# ఊరి దాడి పై పిలువబడ్డ పాకిస్తాన్ హై కమీషనర్

సెప్టెంబర్ 21, 2016

విదేశాంగ కార్యదర్శి డా. జైశంకర్ ఈ రోజు పాకిస్తాన్ హై కమీషనర్ Mr ఆబ్దుల్ బాసిత్ ను పిలిపించి ఆయనకు, తమ నేలను లేక తమ అధినంలో వున్న భూభాగాన్ని భారత్ కు వ్యతిరేకంగా తీవ్రవాదం జరిపేందుకు వాడటానికి అనుమతించబోమని జనవరి 2004 లో పాకిస్తాన్ ప్రభుత్వం చేసిన గంభీరమైన ప్రతిజ్ఞను గుర్తు చేసారు. ఈ హామీ యొక్క నిరంతర మరియు పెరుగుతున్న ఉల్లంఘున చాల తీవ్రమైన ఆందోళనకు గురిచేసే విషయం.

ఉరి లో తాజాగా జరిగిన తీవ్రవాద దాడి పాకిస్తాన్ లో తీవ్రవాద ఇన్ఫ్రాస్ట్రక్చర్ చురుకుగా సాగుతూనే ఉందన్న విషయాన్నీ నొక్కి చెపుతుంది. భారత్ కు వ్యతిరేకంగా జరిగే తీవ్రవాదానికి మద్దతు ఇవ్వడం లేక ప్రాయోజితం చేయడం నుండి వెనక్కి తగ్గుతామని అందరి ముందు చేసిన హామీ ని పాకిస్తాన్ నిలబెట్టుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

ఈ సంవత్సరంలో, పఠాన్ కోట్ ఎయిర్ బేస్ పై దాడి తో మొదలయి, భారత్ లో దాడులు జరపటానికి LoC మరియు అంతర్జాతీయ సరిహద్దును దాటటానికి సాయుధ తీవ్రవాదులు నిరంతర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఇటువంటి 17 ప్రయత్నాలు LoC వద్ద లేక దగ్గర అడ్డగింప బడ్డాయి మరియు దాని ఫలితంగా 39 తీవ్రవాదులు తొలగింప బడ్డారు మరియు వారు చేద్దామనుకున్న తీవ్రవాద కార్యకలాపాలు ఆపబడ్డాయి. ఇప్పుడు తను మాట్లాడుతుండగా కూడా LoC వద్ద రెండు ఘర్షణలు కొనసాగుతున్నాయని విదేశాంగ కార్యదర్శి ఆయనకు గుర్తు చేసారు.

ఇటివల జరిగిన సంఘటనలలో, ఈ క్రింది చెప్పిన వాటితో సహా, మేము అనేక వస్తువులను పట్టుకున్నాము:

అ. తీవ్రవాదుల శరీరాలపై LoC పాయింట్ మరియు చొరబడ్డ సమయమును తెలిపుతూ మరియు తీవ్రవాద దాడి స్థలానికి దారి చూపే GPS

ఆ. పాకిస్తానీ మార్కింగ్ లతో గ్రెనేడ్లు

ఇ. కమ్యూనికేషన్ మాట్రిక్స్ షీట్లు

ఈ. కమ్యూనికేషన్ ఎక్విప్మెంట్; మరియు

ఉ. ఆహారం, మందులు మరియు దుస్తులతో సహా, పాకిస్తాన్ లో తయారుబడ్డ ఇతర వస్తువులు,

ఈ సీమాంతర దాడులపై పాకిస్తాన్ ప్రభుత్వం విచారణ జరపాలనుకుంటే, ఉరి మరియు పూంచ్ సంఘటనలలో చంప బడ్డ తీవ్రవాదుల వేలి ముద్రలు మరియు DNA సాంపుల్స్ అందించటానికి భారత్ సిద్ధంగా వుంది.

ఇప్పుడు మేము పాకిస్తాన్ ప్రభుత్వం నుండి సమాధానాన్ని ఆశిస్తున్నాము.

న్యూ ఢిల్లీ
సెప్టెంబర్ 21, 2016